తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
మంగళవారం
04.03.2025
పేజీలు : 08
Follow :

## 27 రోజుల్లోనే

## టీచర్ ఎమ్మెల్సీగా మల్క కొమురయ్య ఘన విజయం



# గెలుపు శిఖరాలకు..



- సామాన్యుడిని ఆశీర్వదించిన ఉపాధ్యాయ, అధ్యాపకులు
- ప్రత్యర్థుల ఎత్తులను చిత్తు చేస్తూ పైచేయి సాధించిన బీసీ బిడ్డ
- కొమురయ్య గెలుపులో కేంద్ర మంత్రి బండి సంజయ్ పాత్ర కీలకం
- ప్రచారంలో పటిష్టంగా పనిచేసిన సోషల్ మీడియా బృందం

**ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు వివరాలు**

మొత్తం పోలైన ఓట్లు : 25041
చెల్లుబాటు అయిన ఓట్లు : 24144
చెల్లని ఓట్లు : 897
గెలుపు కోటా ఓట్లు 12073గా నిర్ధారణ
బిజెపి అభ్యర్థి మల్క కొమురయ్య : 12959
వంగ మహేందర్ రెడ్డి : 7182
అశోక్ కుమార్ : 2621
కూర రఘోత్తం రెడ్డి :428

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయ, అధ్యాపకులు స్పష్టమైన తీర్పునిచ్చారు. ఓ సామాన్యుడికి పట్టంకడుతూ తమ నిర్ణయాన్ని వెలువరిచారు. ఏండ్ల తరబడి పేరుకుపోయిన తమ సమస్యలను పరిష్కరించగల సమర్థుడనే ప్రగాఢ విశ్వాసంతో ఎలాంటి రాజకీయ నేపథ్యం లేని ఓ సాధారణ బీసీ బిడ్డను ఎన్నుకున్నారు. గత సాంప్రదాయాలను తోసిరాజని 'పెద్దసంఘాన్ని' మట్టి కరిపించి మల్క కొమరయ్యను తమ గొంతుకగా నిలబెట్టుకున్నారు. కేవలం 27 రోజుల్లోనే తనదైన శైలిలో ప్రచారంలోకి దూసుకెళ్లిన కొమరయ్య.. నిరాడంబరంగా, నిబద్ధతతో ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాల మద్దతును, బీసీ సంఘాల మద్దతు కూడగట్టి సఫలీకృతులయ్యారు.

కరీంనగర్ బ్యూరో, మార్చి 3 (జనంసాక్షి) కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపులో సోమవారం ఉదయం నుంచి కొమరయ్య తన అధిపత్యం కొనసాగించారు. ప్రాధాన్యత క్రమంలో మొదటి, రెండవ విడత ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో ఎవ్వరికీ రాలేదు. ప్రాధాన్యత క్రమంలో 12073 ఓట్లను గెలుపు కోటాగా ప్రకటించారు. మొత్తం 25041 ఓట్లు పోలవగా.. బిజెపి అభ్యర్థి కొమురయ్యకు 12, 959, పిఆర్టియు అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డికి 7182, టిపిటిఎఫ్ అభ్యర్థి అశోక్ కుమార్‌కు 2621,

మిగతా 2లో..

## ప్రధాన ప్రతిపక్షం బీజేపీయేనని తేలింది

- ఈ తీర్పు బీజేపీ కార్యకర్తల పోరాటాలకు భరోసా
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్
- ఉపాధ్యాయులందరికీ ధన్యవాదాలు : మల్క కొమురయ్య



వార్త 2లో

# మొరం మోసేస్తున్నారు

**అనుమతులు లేకుండా చెరువులో నుంచి యధేచ్ఛగా తరలింపు.. కాంట్రాక్టర్‌ల ఇష్టారాజ్యం ..**





రాయికల్ మండలంలోని ఇటిక్యాల, రామారావు పల్లే గ్రామాల మధ్య బ్రిడ్జి నిర్మాణం పనుల కోసం కాంట్రాక్టర్ ఇష్టా రాజ్యాంగ వ్యవహరిస్తున్నారు.. ఎలాంటి అనుమతులు లేకుండానే ఇటిక్యాల చెరు వు నుండి మొరాన్ని తరలిస్తూ బ్రిడ్జి నిర్మాణ పను ల కోసం మొరం వినియోగిస్తున్నారు. ఈ విష యంపై ఇరిగేషన్ డి.ఈ భాస్కర్ ను వివరణ కోరగా చెరువులో మట్టి, మొరం తవ్వకాల కోసం ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని, ప్రస్తుతం మా సిబ్బంది అందుబాటులో లేరని నేటి నుండి తగు చర్యల కోసం సిబ్బందిని నియమిస్తానని తెలి పారు.ఇదిలా ఉండగా ప్రభుత్వ అనుమతితో సంబంధిత బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టిన కాంట్రా క్టర్ ఇష్టారాజ్యంగా ఇసుక, మొరం తరలింపు చేస్తున్నారని తద్వారా ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతుందని ప్రజలు ఆరోపిస్తున్నా రు. ఏది ఏమైనా బ్రిడ్జి నిర్మాణ పనుల కోసం ఇటు అక్రమ ఇసుక రవాణా, చెరువు నుండి మొరం తరలింపు విషయంపై అధికారులు పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

రాయికల్ (జనంసాక్షి):

# పేదల కళ్లల్లో ఆనందం చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**గతంలో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చి. ఇండ్లు ఇవ్వకుండా మోసం చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీది**

**మండలంలోని కాట్నపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు శ్రీకారం.పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**



సుల్తానాబాద్,మార్చి 03(జనంసాక్షి) : మండలం లోనికాట్నపల్లి గ్రామంలో సోమవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అధికారులు, స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుముగ్గు పోసి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ పేదలకు, బడుగు వర్గాల ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మిస్తామని గత ప్రభుత్వం ఒక్కరికి కూడా ఇవ్వకుండా అన్యాయం చేసిందని

మిగతా 2లో..

# మండల కేంద్రాల్లో ఎమ్మార్పీఎస్ ప్రదర్శనలు

**ఎస్సీ ల లోని అన్ని కులాలకు వర్గీకరణ ఫలాలు అందేలా వర్గీకరణ ప్రక్రియ పూర్తి చేయాలి**

**ఎమ్మార్పీఎస్ కామారెడ్డి జిల్లా పర్యవేక్షకులు : మంథని సామ్యేల్ మాదిగ**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):ఎస్సీ రిజర్వేషన్ల ను అన్ని కులాలకు న్యాయం జరిగేలా నాలుగు ఏబీసీడీ నాలుగు గ్రూపులుగా వర్గీకరించాలని,త్వరలోనే జరగబోయే మంత్రివర్గ విస్తరణలో మాదిగ కులానికి చెందిన ఎమ్మెల్యే లకు ఇద్దరికీ ప్రాతినిధ్యం కల్పించాలని,జస్టిస్ షమీమ్ అక్తర్ గారి నివేదిక లో ఉన్న లోపాలను సరిచేసి ఎస్సీ ల్లోని అన్ని

మిగతా 2లో..

## ప్రధాన ప్రతిపక్షం బీజేపీయేనని తేలింది


**ఈ తీర్పు బీజేపీ కార్యకర్తల పోరాటాలకు భరోసా**
**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**
**ఉపాధ్యాయులందరికీ ధన్యవాదాలు : మల్క కొమరయ్య**

కరీంనగర్ బ్యూరో (జనంసాక్షి):ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి మల్క కొమరయ్యను గెలిపించి ఉపాధ్యాయులు చారిత్రాత్మక తీర్పు ఇచ్చారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ పట్ల నమ్మకంతోనే ఈ తీర్పు వెలువడిందన్నారు. ఈ తీర్పు టీచర్లకు, మోదీకే అంకితమన్నారు.కరీంనగర్ - నిజామాబాద్-ఆదిలాబాద్-మెదక్ నియోజకవర్గ టీచర్ ఎమ్మెల్సీగా భారీ విజయం సాధించి గెలుపు పత్రాన్ని అందుకున్న మల్క కొమరయ్యను అభినందించేందుకు కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియం వద్దకు వచ్చిన బండి సంజయ్ ఈ సందర్భంగా కొమరయ్య, ఎమ్మెల్యే పాయల్ శంకర్, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, మాజీ మేయర్ సునీల్ రావు, బీజేపీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు క్రిష్ణారెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి జె.సంగప్ప, తపస్ రాష్ట్ర అధ్యక్షులు హనుమంతరావులతో కలిసి మీడియాతో మాట్లాడారు. "ఆనాడు కేసీఆర్ మూర్ఖత్వపు పాలనకు వ్యతిరేకంగా ఆనాడు టీచర్ ఎమ్మెల్సీగా ఏవీఎన్ రెడ్డిని గెలిపించారు. 317 జీవోపై బీజేపీ కార్యకర్తలు చేసిన పోరాటాలు, లాఠీఛార్జ్ గుర్తుంచుకుని ఈనాడు మల్క కొమరయ్యను గెలిపించారు. తపస్ అంటే చిన్న సంస్థ అని హేళన చేసిన వారందరి చెంప చెళ్లుమన్పించేలా తీర్పు ఇచ్చారు. బీజేపీ కార్యకర్తల, నాయకుల కష్టం ఫలించింది. వారి పూర్తి సమయాన్ని కొమరయ్య విజయం కోసం కృషి చేశారు. టీచర్ల సమస్యలపై పోరాడే సత్తా బీజేపీకి, కొమరయ్యకే ఉందని భావించి ఈ భారీ విజయం అందించారు. ఈ విజయం ఉపాధ్యాయులకే అంకితం. మోదీకి అంకితం చేస్తున్నాం" అని అన్నారు. అనంతరం మల్క కొమరయ్య మాట్లాడుతూ.. "బీజేపీ కార్యకర్తలు కృషి, తపస్ సహకారం వల్లే నేను ఎమ్మెల్సీగా గెలిచాను. నాపై నమ్మకం ఉంచి ఓటేసిన ఉపాధ్యాయులందరికీ ధన్యవాదాలు. 317 జీవో సహా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే నా ముందున్న ప్రధాన ఎజెండా. నా గెలుపుకు సహకరించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తోపాటు నాయకులందరికీ కృతజ్ఞతలు" అన్నారు.

## ఎంవీ డ్రైవర్లను ఎంవీ ఆపరేటర్ల మార్చాడానికి ఐఎన్‌టీయూసీ కృషి

**-ఐఎన్‌టీయూసీ కేంద్ర కార్యదర్శి తిరుపతి**

యైటింక్లయిన్ కాలనీ మార్చి 03 (జనంసాక్షి) : సింగరేణి ఓసీపీ-1ప్రాజెక్టులోని ఎంవీ డ్రైవర్లను ఎంవీ ఆపరేటర్లగా మార్చాడానికి ఐఎన్‌టీయూసీ కృషి చేస్తోందని ఐఎన్‌టీయూసీ కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి తెలిపారు. సోమవారం ప్రాజెక్టు ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ....ఈపీ ఆపరేటర్ల, ఇతర కార్మిక సమస్యలపై గత రెండు రోజుల క్రితం సీఅండ్ఎండీ బలరాంనాయక్‌ను తమ అధినాయకత్వం 20సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారని తెలిపారు. ముఖ్యంగా సింగరేణి కార్మికుల చిరకాల వాంఛ అయిన సొంతింటి కల కోసం 250 గజాల భూమి కేటాయింపు, 30 లక్షల వడ్డీ లేని హౌస్ బిల్డింగ్ అడ్వాన్స్ (హెచ్‌బీఎ) ప్రయోజనం కల్పించాలని. కోల్ ఇండియా ఉద్యోగుల, సింగరేణిలోని అధికారుల వలె పెర్క్స్ పై కట్టిన ఆదాయ పన్ను యాజమాన్యమే చెల్లించాలని,
మారుపేర్ల మార్పు అండ్ విజిలెన్స్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. సింగరేణి వ్యాపంగా ఉన్న అన్ని ఖాళీలను వెంటనే ఇంటర్నల్ అభర్తులచే భర్తీ చేయాలని కోరారని వీటన్నింటిపై సీఅండ్ఎండీ సానుకూలంగా స్పందించారని తెలిపారు. త్వరంలోనే కార్మిక, ఈపీ ఆపరేటర్లను సమస్యలను పరిష్కరించేందుకు తమ కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ సమావేశంలో నాయకులు జి. వెంకటస్వామి, కొలిపాక సారయ్య, నాగయ్య, అకునూరి బాలాంకూస్ తదితరులు పాల్గొన్నారు.



# 27 రోజుల్లోనే గెలుపు శిఖరాలకు..



ఎస్‌టియూ అభ్యర్థి కూర రఘోత్తం రెడ్డికి 428 ఓట్లు వచ్చాయి. మొత్తం 897 ఓట్లు చెల్లలేదు. 24144 ఓట్లను లెక్కించి గెలుపు కోటాను చేరిన బీజేపీ అభ్యర్థి మల్క కొమరయ్యను విజేతగా ప్రకటించారు. ఈ మేరకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి పమేలాసత్పతి బీజేపీ అభ్యర్థి కొమరయ్య గెలిచినట్లు ప్రకటించారు. ప్రచారంలో పటిష్ట వ్యూహాలుపెద్దపల్లి జిల్లాకు చెందిన బీసీ బిడ్డ కొమరయ్య ఎమ్మెల్సీ బరిలోకి దిగిన ఆదినుంచీ సానుకూల మద్దతు లభించింది. తెలంగాణవ్యాప్తంగా బీసీవాదం బలంగా వినిపిస్తుండడం కూడా దోహదపడింది. పలు బీసీ సంఘాలు, ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు, బీజేపీ అనుబంధ సంఘాలు రోజురోజుకూ ఆయనకు మద్దతు ప్రకటించాయి. తపస్‌తో పాటు, బీసీటీఎ, టీసీపీఎస్ఈఎ, మోడల్ స్కూల్ టీచర్ల సంఘం, టీపీటీయూ, హెడ్మాస్టర్ల సంఘం, టీటీయూ.. ఇలా సుమారు 20 సంఘాలు కొమరయ్య అభ్యర్థిత్వాన్ని బలపరిచాయి. టీచర్ల సమస్యలపైనే ప్రధానంగా ప్రస్తావించడం, వాటికి పరిష్కార మార్గాలు చూపుతానని హామీనివ్వడం, మాటలతో కాదు చేతలతోనే చూపుతానంటూ ఘంటాపథంగా ప్రకటించడం ఆయనలో ఆత్మవిశ్వాసాన్ని పెంచింది. ఈ నేపథ్యంలో ఆయన వెళ్లిన ప్రతిచోట ఉపాధ్యాయ, అధ్యాపకుల నుంచి అపూర్వ స్పందన లభించింది. ప్రచారంలో సరికొత్త ప్రణాళికలు, ప్రత్యర్థులకు దీటుగా ఎత్తుకు పైఎత్తులు వేయడంలో కొమరయ్య విజయవంతమయ్యారు. వేలాదిమంది కార్యకర్తలు కూడా ప్రచారంలో దూసుకెళ్లారు. అందుకే కొద్ది రోజుల వ్యవధిలోనే కొమరయ్య అందరి దృష్టిని ఆకర్షించి ఉపాధ్యాయుల గొంతుకగా విజయ దుందుభి మోగించారు.

## హంపీ పీఠాధిపతికి ఘన స్వాగతం



పిట్లం,మార్చ్03,(జనం సాక్షి) మండల పరిధిలోని తిమ్మనగర్ గ్రామానికి సోమవారం గ్రామస్థుల ఆహ్వానంతో జగద్గురువు శ్రీశ్రీశ్రీ విరూపాక్ష విద్యారణ్య భారతి స్వామి హంపి పీఠాధిపతి వచ్చారు.స్వామి గ్రామానికి రావడంతో గ్రామ ప్రజలు,హనుమాన్ దీక్షా స్వాములు ఎడ్ల బండిపై స్వామి వారిని ఊరేగింపుగా తీసుకువచ్చారు.అనంతరం స్వామి ప్రవచనం ఇచ్చి,తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు.అలాగే నేడు స్వామి వారు హనుమాన్ దీక్షా స్వాములకు మాలధారణ చేస్తున్నారు.

## రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో ఐపిఎస్ విద్యార్థుల ప్రతిభ




సుల్తానాబాద్,మార్చి 03(జనంసాక్షి) : రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి పథకాలు సాధించారు. మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాదరావు 88వ జయంతి పురస్కరించుకొని ఆదివారం కరీంనగర్ లోని రంగినేని గార్డెన్స్ లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఇన్విటేషన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు శ్రీనిత్, తరుణ్, అభిరామ్, శ్రేయాన్, మైత్ర వరుణ్ లు కటా విభాగంలో గోల్డ్, సిల్వర్ , బ్రాంజ్ మెడల్స్ సాధించారు వీరిని పాఠశాల చైర్మన్ మాటేటీ సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ లు అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరాటే వలన మంచి క్రమశిక్షణ ఏర్పడుతుందని, తమ స్వీయ రక్షణ,ఆత్మ రక్షణకు తోడ్పడుతుందని అన్నారు.

## కేటీఆర్ పరామర్శ

**ముస్తాబాద్ (జనంసాక్షి):**
ముస్తాబాద్ మండలం గూడూరు గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తాటాకర్ల ప్రభాకర్ మాతృమూర్తి తాటాకర్ల నర్సవ్వ అనారోగ్యంతో మరణించడం జరి గింది. వారి కుటుంబాన్ని పరమ ర్శించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెం ట్ కేటీఆర్ , ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోటగయ్య, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి రెడ్డి,కొమ్ము బాలయ్య, సాకలి రమేష్, ఎద్దండి నరసింహారెడ్డి, దిలీప్ కుమార్, పాల్గొన్నారు



## మండల కేంద్రాల్లో ఎమ్మార్పీఎస్ ప్రదర్శనలు

కులాల కు ఎస్సీ వర్గీకరణ ఫలాలు అందేలా వర్గీకరణ ప్రక్రియ పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ మార్చి 4 నుండి 10 వరకు ఎమ్మార్పీఎస్ ప్రదర్శనలు నిర్వహించడం జరిగుతుందని తెలియ చేశారు. జిల్లా మహిళా నాయకురాలు సత్తిగారి లక్ష్మి,మాదిగ, బానపురం లావణ్య మాదిగ, శైలేష్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## పేదల కళ్ళల్లో ఆనందం చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

అన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం మడమ తిప్పకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వడం జరుగుతుందన్నారు. త్వరలోనే నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లోనూ ఇండ్ల నిర్మాణాలకు మంజూరు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇండ్లు నిర్మించుకోవడానికి అవసరమైన అన్ని హంగులను సిద్ధం చేసుకోవాలని ఆయన లబ్ధిదారులను కోరారు. జాప్యం లేకుండా ఇళ్ళను నిర్మించుకోవాలని సూచించారు. ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న ప్రకారం ప్రజా సంక్షేమ పథకాలను దశలవారీగా చేపడుతున్నట్టు విజయరమణ రావు అన్నారు.కాంగ్రెస్ సర్కార్ లో పేద ప్రజల సొంతింటి కళ నెరవురుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు సాయిరి మహేందర్, దన్నాయక్ దామోదర్ రావు,దుగ్యల సంతోష్ రావు,సతీష్ రావు,ఆనంద రావు, వీరగోని శేఖర్ గౌడ్, కల్వల శ్రీనివాస్,బిరుదు కృష్ణ, అబ్బయ్య గౌడ్,శేఖర్,మాతంగి లచ్చయ్య,సుల్తానాబాద్ మండలం యూత్ అధ్యక్షులు అజయ్, దాసరి రాజమల్లు, తిరుపతి రెడ్డి, సంపత్ రెడ్డి,మల్లయ్య, శ్రీధర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## హనుమాన్ దీక్ష మాలాధారణ.

మల్లాపూర్ (జనంసాక్షి)మండలంలోని వాలుగొండ శ్రీ హనుమాన్ దీక్ష పీఠంలో సోమవారం మండల అనగా 41 రోజుల హనుమాన్ దీక్ష మాల ధారణ కార్యక్రమం దిగ్విజయంగా ముగిసింది ఈ కార్యక్రమంలో 100కు పైచిలుకు స్వాములు పాల్గొనడం జరిగింది, ఈ సందర్భంగా రామకోటి పత్రాలు వితరణ చేయడం జరిగింది, హనుమాన్ మాల ధారణ ద్వారా సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని దీక్షలో ఉండేటువంటి పద్ధతులన్నీ కూడా మన సంపూర్ణ ఆరోగ్యం కోసమే అని గురుస్వామి డాక్టర్ బల్లేపల్లి శశికాంత్ శర్మ తెలపడం జరిగింది,

## కేటీఆర్ అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దు ఏళ్ల బాల్ రెడ్డి



ముస్తాబాద్ మార్చి 3(జనంసాక్షి):కేటీఆర్ నియోజకవర్గంలో ఉనికి చాటుకోవడానికి ఎప్పుడో ఒకసారి చుట్టాపు చూపుగా వచ్చి కాంగ్రెస్ పై చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన మారుమూల తండాలను సందర్శించి సాగు నీరు అందక పంటలు ఎండుతున్నాయని అనడం సమంజసం కాదని, పదేళ్లు పరిపాలన చేసిన కాలంలో ఎస్సారెస్పీ 9వ ప్యాకేజీని అటకెక్కించి, అప్పుడు నిర్మించిన కాలేశ్వరం ప్రాజెక్టు అది పగుళ్లు చూపిందని, కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని పక్కనపెట్టి ఎస్సారెస్పీ వరద కాలువ ద్వారా నీటిని మళ్లించి ఇక్కడ పంటలకు సాగునీరు అందిస్తున్నదని తెలిపారు.మల్లన్న సాగర్ ద్వారా సాగునీ రందేలా చొరవ తీసుకున్నారని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు కొండం రాజిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు గజ్జల రాజు, ఏఎంసి వైస్ చైర్మన్ వెలుముల రాంరెడ్డి, దీటి నరసింహులు నాయకులు , శ్రీనివాస్ గౌడ్, భాను, ప్రశాంత్, నరేష్, బీ.దేవి రెడ్డి ఎదునూరి భానుచందర్, మీా బాల్ రెడ్డి , కదిరి సత్యం గౌడ్ దుబ్బాక రాజు, మచ్చ కొండయ్య, కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## పద్మశాలి మహాసభలు విజయవంతం చేయండి



**సుల్తానాబాద్ (జనంసాక్షి) :** పద్మశాలీలకు రాజకీయంగా తగ్గిన ప్రాబల్యం ను దృష్టిలో ఉంచుకొని రానున్న రోజుల్లో పద్మశాలీలు రాజకీయంగా ఎదిగేందుకు మహాసభలు నిర్వహిస్తున్నామని పద్మశాలి పెద్దపల్లి జిల్లా అడ్ హక్ కమిటీ చైర్మన్ వలస నీలయ్య పేర్కొన్నారు. సోమవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలో మున్సిపల్ పరిధిలోని పద్మశాలి కుల బాంధవులతో కలిసి 17వ అఖిల భారత పద్మశాలి మహాసభ 8 వ తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం సభలను హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో ఈ నెల 9న నిర్వహించే పోస్టర్ను ఆవిష్కరించారు. పద్మశాలీలందరూ అధిక సంఖ్యలో తరలివచ్చి సభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చా రు. నాయకులు బూర్ల లక్ష్మి నారాయణ, దీకొండ భూమేష్, పెగడ చందు, కమటం రామచంద్రం, గాదాసు రవి, పెగడ పరశు రాములు, కామని రాజేంద్రప్రసాద్, దిడ్డి తిరుమల్ దాస్, గోలి శ్రీనివాస్, వలస భాస్కర్, ఆడెపు పాండు, ఆడిచర్ల లచ్చన్న, పాపని రవీందర్, మిట్టపల్లి మల్లన్న, కట్టా సంపత్, ఇప్పకాయల నారాయణ, చంద్రమౌళి, వెంగళ శ్రీనివాస్, కుందారపు శంకర్, కొండ మల్లేశం, లతోపాటు పెద్ద సంఖ్యలో పద్మశాలి కుల బంధువులు పాల్గొన్నారు.

# కార్మిక వర్గాన్ని కంటికి రెప్పలా కాపాడుకుంటాం

## ◆ ఆర్జీ-2 వైస్ ప్రెసిడెంట్ బాదావత్ శంకర్ నాయక్



**యైటింక్లయిన్ కాలనీ, మార్చి 03 (జనంసాక్షి) :** సింగరేణి కార్మిక వర్గాన్ని కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఆర్జీ-2 వైస్ ప్రెసిడెంట్ బాదావత్ శంకర్ నాయక్ అన్నారు. సోమవారం ఓసీపీ-3 ప్రాజెక్టు మేనేజర్ భరత్ కుమార్‌ని ఐఎన్‌టీయూసీ కార్యదర్శి ఎం.డి. అక్రమ్‌తో కలిసి కార్మిక సమస్యలపై వినతి పత్రాన్ని అందజేసి మాట్లాడారు. సింగరేణి కార్మిక వర్గాన్ని కంటికి రెప్పాలా కాపాడుకుంటామని వారి సమస్యల పరిష్కారం కోసం ఎక్కడి దాకైనా వెళ్లడానికి ఐఎన్‌టియుసి పక్షాన మేము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. కార్మికులు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఓసిపిలోని సమస్యలను పరిష్కరించడం ద్వారా ఉత్పత్తి సైతం పెరుగుతుందని ఆయన అధికారులకు సూచించారు. ముఖ్యంగా డంపర్ల సస్పెన్షన్లు పూర్తిగా చెడిపోయినందున కార్మికులకు తీవ్రమైన నడుము నొప్పులు వస్తున్నాయన్నారు. దీంతో కార్మికులు రెగ్యూలర్‌గా డ్యూటీలు సైతం చేయలేకపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపోతే హాల్ రోడ్ల పరిస్థితి కూడా కొంత ఇబ్బందిగా మారిందన్నారు. దుమ్ము, ధూళి నివారణకై సరిపడ ట్యాంకర్లను, గ్రేడర్లను అందుబాటులో ఉంచాలన్నారు. ప్రతి మిషనరీకి సంబంధించి క్యాబిన్లకు ఉన్నటువంటి విండోస్‌ను, బీడింగ్స్‌ని ఏర్పాటుచేసి ఏసీలు పనిచేసేలా తదితర సమస్యలను పరిష్కరించాలని యాజమాన్యాన్ని కోరారు. యాజమాన్యం సత్వమే సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటానని మేనేజర్ హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి జాయింట్ సెంట్రల్ సెక్రటరీ నాచగోని దశరథం గౌడ్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఐరెడ్డి సంపత్ రెడ్డి, కొంగర రవీందర్, ఆకుల రాజయ్య, చిలుముల అవినాష్, తోకల సమ్మయ్య, పాల్గొన్నారు.

# క్యాన్సర్ బాధితురాలికి సకాలంలో ఓ పాజిటివ్ రక్తం అందజేత



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, మార్చి 3 (జనంసాక్షి) :** కామారెడ్డి జిల్లా ముత్యంపేట్ గ్రామానికి చెందిన మంగళపల్లి విజయ క్యాన్సర్ వ్యాధితో హైదరాబాద్ లోని బసవ తారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ వైద్యశాలలో చికిత్స పొందుతుండంతో వారికి ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలును సంప్రదించడంతో వెంటనే ఆయన స్పందించి మురిళి వంశీకృష్ణకి సహకారంతో ఓ పాజిటివ్ రక్తాన్ని అందజేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న మహిళకు సకాలంలో రక్తాన్ని అందజేసి ప్రాణదాతగా నిలిచి ఆరవసారి రక్తదానం చేసిన మురికి వంశీకృష్ణ కు ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ తరపున అభినందనలు తెలియజేశారు.ప్రతిరోజు చాలామంది వివిధ చికిత్సల నిమిత్తమై రక్తం కావాలని ప్రార్థించడం జరుగుతుందని వారికి కావలసిన రక్తాన్ని సకాలంలో అందజేయాలంటే రక్తదాతలు ముందుకు రావాలి రక్తదానం చేయాలనుకున్నవారు వారి యొక్క వివరాలను 9492874006 నెంబర్‌కి సంప్రదించాలని అన్నారు.

# లైన్స్ క్లబ్ కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన




**మల్లాపూర్, మార్చి03 (జనంసాక్షి) :** మండల కేంద్రంలోని శ్రీ వాసవి మాత ఆలయ ఆవరణలో మల్లాపూర్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, రేకుర్తి కంటి దావకాన సహకారంతో సోమవారం ఉచిత మెగా కంటి వైద్య శిబిరము నిర్వహించారు. ఈ శిబిరమును స్థానిక లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తోట రాజరం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మరిన్ని సేవలను అందిస్తామని, ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిబిరంలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన సుమారు 86 మంది రోగులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించి 48 మంది రోగులను కంటి శాస్త్ర చికిత్స నిమిత్తం ప్రత్యేక బస్సులో రేకుర్తి కంటి దావకానకు తరలించినట్లు పేర్కొన్నారు. అలాగే శిబిరంకు వచ్చిన రోగులకు మెట్పల్లి పట్టణముకు చెందిన అమ్మ ట్రస్ట్ ఫౌండర్ పుల్ల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో అరటి పండ్లు, మంచి నీటిని అందజేశారు. ఇక్కడ మాజీ రీజియన్ చైర్మన్ శివ శ్రీనివాస్, కార్యదర్శి సుతారి రాజేందర్, కోశాధికారి మార్గం రాజేశ్వర్, మాజీ అధ్యక్షులు రుద్ర రాంప్రసాద్, సాదుల వెంకటస్వామి, కనుక సంజీవ్, కంటి వైద్యుడు ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# పగిలిన తాగునీరు పైపు వృథాగా పోతున్న తాగునీరు



**ముత్తారం, మార్చి 03(జనంసాక్షి) :** ముత్తారం మండలం ధర్యాపూర్ గ్రామంలో తాగునీటి పైప్ లైన్ పగిలి, తాగునీరు అంత వృథా అవుతుంది. వాటర్ ట్యాంక్ నుండి వచ్చే, మిషన్ భగీరథ పైప్ లైన్ పగిలి, గత కొన్ని రోజులుగా నీరు వృధాగా పోతున్నా, సంబంధిత అధికారులు గ్రా మ స్థాయి అధికారులు కాని పట్టించుకోవడం లేదని గ్రామ ప్రజలు వాపోతున్నారు. అంతేకాకుండా గ్రామానికి మిషన్ భగీరథ సంబంధించిన అధికారులు ఏ ఒక్కరోజు కూడా గ్రామంను కాని గ్రామంలో శివారులో నిర్మించిన వాటర్ ట్యాంక్ పరిశీలించిన పాపానపోలేదని అంటున్నారు..రోజురోజుకు ఎండలు మండిపోతున్న తరుణంలో నీటి సంఫరా లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గత కొన్ని రోజులుగా తాగునిటీ సమస్యపై అధికారులకు దృష్టి ఎన్నో సార్లు తీసుకొని పోయిన పట్టించుకోవడం లేదని మండిపడుతున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, లీకేజీ సమస్యను పరిష్కరించి, నీటి కష్టాలు తీర్చాలని ప్రజలు కోరుతున్నారు.

# పాఠశాలలను తనిఖీ చేసిన ఎంఈఓ



**ముత్తారం మార్చి 03(జనంసాక్షి) :** ముత్తారం మండలం లక్కారం గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను ఎంఈఓ హరిప్రసాద్ సోమవారం రోజున తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలో విద్యాబోధన, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాబోధన, క్రమశిక్షణ, మెనూ ప్రకారం భోజనాన్ని అందించే వివరాలు తెలుసుకున్నారు. అనంతరం లక్కారం గ్రామ పంచాయతీ పరిధిలో ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు.ఈ పరిశీలనలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

# బచపన్‌లో విద్యార్థులకు డెంటల్ పరీక్షలు




**యైటింక్లయిన్ కాలనీ, (జనంసాక్షి) :** పట్టణములోని బచపన్ పాఠశాల విద్యార్థులకు డెంటల్ పరీక్షలను గోదావరిఖనికి చెందిన శ్రీకాంత్ డెంటల్ ఆసుపత్రి ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది నిర్వహించారు. సోమవారం పాఠశాల ఆవరణలో డాక్టర్స్ సిరిచందన, రేణుకలను చిన్నారులకు డెంటల్ పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ నిత్యం పళ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సుధారాణి, సిబ్బంది నసీమా బేగం, సంది స్రవంతి, కావ్య, మమత, శ్వేత, పీఈటీ అశోక్, చిన్నారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి చర్యలు తీసుకోవాలి





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, మార్చి 3 (జనంసాక్షి) :** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. భూముల సమస్యలు, రెండుపడక గదుల ఇళ్లు మంజూరు, రైతు భరోసా, మున్సిపల్ వార్డుల్లో పారిశుధ్య కార్యక్రమాలు, మున్సిపల్ రోడ్లు ఆక్రమణ, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈ రోజు ప్రజావాణిలో 52 ఫిర్యాదులు అందాయి.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో వచ్చిన అర్జీలను పరిశీలించి సత్వర చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పెండింగులో ఉన్న అర్జీలపై చర్యలు చేపట్టి దరఖాస్తు దారునికి సమాచారం అందించాలని తెలిపారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ వి.విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, జడ్పీ సీఈవో చందర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పాల పోటీలు దూడలకు బహుమతులు



**పిట్లం,మార్చ్03,(జనంసాక్షి) :** స్వచ్ఛమై_న పాలు,పాల పదార్థాలకు డిమాండ్ బాగా ఉంటుంది.చాలా మంది రైతులు వ్య వసాయానికి తోడుగా,ప్రత్యామ్నాయంగా పాడి పశువులను పెంచుతూ ఆదాయాన్ని ఆర్జిస్తున్నారు.సోమవారం మండల పరిధిలోని గౌరారం గ్రామంలో పాల ఉత్పత్తుల పోటీలు నిర్వహించినట్లు పశువైద్యధికారి సంతోష్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ గేదెలు అయితే ఎక్కువ పాలు ఇస్తాయో వాటికి బహుమతులు ప్రధానం చేసినట్లు తెలిపారు.ఈ శిబిరంలో పశుగణనాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నట్టల మందులు అందచేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సుపర్వైజర్ తిరుపతి, గోపాలమిత్రలు సంగమేశ్వర్,రైతులు పాల్గొన్నారు.

# సెస్ వినియోదారులకు ప్రజావాణి




**ముస్తాబాద్,(జనం సాక్షి):** ముస్తాబాద్ మండల కేంద్రంలోని మండల సెస్ కార్యాలయంలో డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, ఏఈ సిహెచ్ విష్ణు తేజ ఆధ్వర్యంలో విద్యుత్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యుత్ వినియోగదారుల సౌకర్యార్థం ప్రతి సోమవారము ఈ కార్యక్రమాన్ని విధిగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. ప్రజలు విద్యుత్ సమస్యల దరఖాస్తులను అందజేయాలని, వాటి పరిష్కారం కోసం తగిన కృషి చేస్తామని అన్నారు. వినియోదారులు విద్యుత్ బకాయిలను చెల్లించి సహకరించాలని కోరారు. రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడానికి నిరంతరం కృషి చేస్తున్నట్లుగా తెలిపారు. లైన్ మేన్ శ్రీనివాస్ బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎద్దండి నరసింహారెడ్డి, సెస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఖని ప్రభుత్వ డిగ్రీ కాలేజీకి గురుతర బాధ్యత

◆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జైకిషన్‌ఓఝూ



**గోదావరిఖని, (జనంసాక్షి):** పెద్దపల్లి-మంచిర్యాల జిల్లా స్థాయి 'వికసిత భారత్ యూత్ పార్లమెంటు' నిర్వహించడానికి నోడల్ కాలేజీగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఎన్నికయింది.కేంద్ర యువజన సర్వీస్ వారు దేశ వ్యాప్తంగా 300 కాలేజీలలో 2024-25 విద్యా సంవత్సరానికి ఉద్దేశించిన జిల్లాస్థాయి (పెద్ద పల్లి-మంచిర్యాల) యూత్ పార్లమెంటు కార్యక్రమా న్ని నిర్వహించే గురుతరమైన బాధ్యతను గోదావరి ఖని ప్రభుత్వ డిగ్రీ కాలేజీకి అప్పగించినట్టు శాతవాహన విశ్వవిద్యాలయం ఎన్.ఎస్.ఎస్. కో-ఆర్డినేటర్ డాక్టర్ మనోహర్ తెలిపారు.గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కాలేజీని 'నోడల్ కాలేజీ'గా సెలెక్ట్ చేసినందుకు కళాశాల వైస్ ప్రిన్సిపల్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఏ.సాంబశివరావును 'నోడల్ ఆఫీసర్ కం కో-ఆర్డినేటర్'గా నియమించినదుకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జైకిషన్‌ఓఝూ, శాతవాహన యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ మనోహర్‌కు ధన్యవాదాలు తెలిపారు. యూత్ పార్లమెంటు కార్యక్రమంలో పాల్గొనాల్సిన వారు 18 నుండి 25 (2025 ఫిబ్రవరి 1 నాటికి) సంవత్సరాలు పూర్తి అయ్యి ఉండాలని), 'మై భారత్ పోర్టల్'లో నమోదు చేసుకోవాలని, రాజ్యాంగం ద్వారా గుర్తింపు పొందిన ఏ భాషలోనైనా ఒక నిమిషం నిడివి కలిగిన వీడియోను 'మై భారత్ పోర్టల్'లో అప్లోడు చేయ్యాలని పేర్కొన్నారు. ఎంతమంది నమోదు కావచ్చు..రెండు జిల్లాల నుండి అసంఖ్యాకంగా నమోదు చేసుకోవవచ్చని, నమోదుకు చివరి తేదీ: ఫిబ్రవరి నెల 9వ తేదీ, సమయం రాత్రి 11:59 నిముషాల వరకు జిల్లా స్థాయి పోటీలో పాల్గొనేందుకు ఎంతమందిని సెలెక్ట్ చేస్తారని,నమోదు చేసుకున్న పోటిదార్లలో పెద్దపల్లి జిల్లా నుండి అత్యధికంగా 75 మంది యువత, మంచిర్యాల జిల్లా నుండి అత్యధికంగా 75 మంది యువత మొత్తం 150 మందికి పోటీలో పాల్గొనే అవకాశం వస్తుందని నోడల్ ఆఫీసర్ అండ్ ఎన్ఎ స్ఎస్ కో-ఆర్డినేటర్ ఏ.సాంబశివరావు తెలిపారు. మై భారత్ పోర్టల్‌లో నమోదు చేసుకోవడాని ఎటు వంటి రుసుము చెల్లించనవసం లేదన్నారు. ఈ కార్యక్రమాన్ని రెండు రోజుల పాటు గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో నిర్వహిస్తారు.జిల్లా స్థాయి పోటీ కోసం సెలెక్ట్ అయిన వారికి రెండు రోజుల పాటు పూర్తిగా ఉచిత వసతి, ఇతర సౌకర్యాలను ఏర్పాటు చేస్తామని ప్రిన్సిపల్ డాక్టర్ జై కిషన్ ఓఝూ తెలియజేశారు. రాష్ట్ర స్థాయి పోటీకి మొత్తం 10 మందిని సెలెక్ట్ చేసి హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర అసెం బ్లీలో నిర్వహించే మైలురాయి వంటి యూత్ పార్లమెంట్‌కి పంపిస్తారు.ఉత్సాహవంతులైన అభ్యర్థులు అధిక సంఖ్యలో పేర్లు నమోదు చేసుకొని కార్యక్రమన్ని విజయవంతం చేయాలని ఆయన సూచించారు.భావిభారత నాయకులుగా ఎదగాలని ప్రిన్సిపల్ డాక్టర్ జై కిషన్ ఓఝూ ఆకాంక్షించారు. నమోదు ప్రక్రియలో సహాయం కోసం 8341999701 (డాక్టర్ యం.నరేష్, ఎన్ఎస్ఎస్ పీవో), 7386862488 (డాక్టర్ డి.కిరణ్మయి, ఎన్ఎస్ఎస్ పీవో) సాయంత్రం 4:30 వరకు సంప్రదించాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

# పారదర్శకత పాటించి పదోన్నతులు కల్పించాలి

◆ ఆర్‌జీ-1 బీఎంఎస్ ఉపాధ్యక్షులు మహేష్



**గోదావరిఖని, (జనంసాక్షి) :** సింగరేణి రామగుండం ఏరియా-1 ఏరియాలో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు పారదర్శకంగా పదోన్నతులు కల్పించాలని ఆర్‌జీ-1 బీఎంఎస్ ఉపాధ్యక్షులు కర్రావుల మహేష్ ఒక ప్రకటనలో తెలిపారు.ఓసీపీ-5లో సీనియర్ కార్మికులకు హెచ్ఈఎంఎం మజ్దూర్ కేటగిరి-2 ఈపీ గ్రీజర్ హెల్పర్, టబ్బురిపేర్ మజూద్రలకు పదోన్నతులు,యాక్టింగ్ చేస్తున్న సీనియారిటీ కార్మికులకు కాకుండ పదోన్నతలను పొందకుండా అడ్డుకుంటున్న కార్మిక సంఘాల నాయకుల వైఖరిని కార్మికులు గమనించాలని విజ్ఞప్తి చేశారు. ప్రమోషన్ రాకుండా ఉండేందుకు పైరవీలు చేస్తు ఇష్టం వచ్చినట్లు కొంతమంది కార్మికులతో లాలూచీపడి, సీనియర్ కార్మికులకు ప్రమోషన్ రాకుడా కొందరు యూనియన్ పేరు చెప్పుకొని దుర్వినియోగం చేస్తున్నారని పేర్కొన్నారు.సీనియారిటీ కార్మికులు విధులను సమర్థవంతంగా నిర్వహిస్తున్న క్రమంలో విధులను ఆటంక పరుస్తు పారిశ్రామిక అశాంతికి గురిచేస్తున్న వారిపైన యాజమాన్యం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రామగుండం ఏరియా-1 ఉపరితలంలో జనరల్ మజ్దూర్ సర్ఫేస్ ఖాళీలను భర్తీ చేయటానికి సింగరేణి యాజమాన్యం వెంటనే చర్యలు తీసుకోవాలని, సీనియారిటీ, చదువుకున్న కార్మి కులకు నిబంధనల ప్రకారం భూగర్భ గనుల నుంచి తీసుకోవాలని మహేష్ కోరారు. సింగరేణిలో విధి విధానాలు పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవ హరిస్తున్నారని, సీనియర్ కార్మికులకు ప్రమోషన్ రాకుండా ఉండేందుకు యాక్టింగ్‌కు అనుకూలంగా ఉన్న వారికి జైకొడుతున్నారని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారని మహేష్ పేర్కొన్నారు.దీనిపై యాజ మాన్యం నిర్లక్ష్యం వహించకుండా చర్యలు తీసుకోవాలని, అక్రమ యాక్టింగ్‌లు వెంటనే తీసివేసి (సీని యర్) అర్హత ఉన్న కార్మికులకు యాడ్ చేయాలని మహేష్ డిమాండ్ చేశారు.కార్మికునికి ఒకపని కేటాయించిన తరువాత మరోపని పురమాయించడం కార్మికులు చేయకపోతే ట్రాన్స్‌ఫర్, చార్జ్‌షీటు, సస్పెండ్ లెటర్లు ఇప్పిస్తామని బెదిరింపులకు గురిచేయడం జరుగుతుందని మహేష్ తెలిపారు.

# కేయూ దూరవిద్య అడ్మిషన్లకు చివరి తేదీ 25

◆ దూరవిద్య కేంద్రం డైరెక్టర్ బి.సురేష్‌లాల్



**గోదావరిఖని, (జనంసాక్షి) :** కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్య కేంద్రం అందిస్తున్న డిగ్రీ, పీజీ, డిప్లమా కోర్సులు,లైబ్రరీ సైన్స్,మాస్టర్ ఆఫ్ జెర్నలిజం.హెచ్ఆర్ఎం. సైకాలజీ, డిప్లమా ఇన్ కంప్యూటర్స్, యోగ, యోగ,పీజీలో సైన్స్ కోర్సులు మార్చి 25 వరకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవచ్చని కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్య డైరెక్టర్ బి.సురేష్ లాల్ ఒక ప్రకటనలు తెలిపారు.డిగ్రీ పీజీ అడ్మిషన్లు ఆన్‌లైన్‌లో, ఆఫ్‌లైన్ కూడా అవకాశం ఉన్నదని తెలిపారు.గోదావరిఖనిలోని సింగరేణి ఉద్యోగస్తులకు, ఎన్టిపిసి, ఆర్ఎఫ్‌సిఎల్ ఉద్యోగులకు మంచి అవకాశం ఉన్నదని పేర్కొన్నారు. మిగతా వివరాలకు గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫోన్ 8341385000 నెంబర్‌లో సంప్రదించగలరని తెలిపారు.అలాగే మంచిర్యాల, లక్షట్‌పేట్, శ్రీరాంపూర్, మందమరి, పెద్దపెల్లి, సుల్తానాబాద్, మంథని వారికి కూడా సువర్ణఅవకాశమని ఆయన తెలిపారు.

# మండల కాంగ్రెస్ నాయకుల పరామర్శ



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు తూండ్ల కనకయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా వారిని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఆదివారం రాత్రి పరామర్శించి, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ సయ్యద్ అన్వర్, ఆడపు రమేష్ ,గడప కృష్ణమూర్తి, కిషన్ రెడ్డి, పిల్లి శేఖర్, ఎండి ముస్తాక్, అబ్దుల్ రఫిక్, సయ్యద్ ఇక్బాల్, నౌనూరి నర్సాగౌడ్, జంగిలి కనకయ్య, సాట్ల గట్టయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు మల్యాల మహేష్, పంజ సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా మారిన గుంత



**పెద్ద కొడప్గల్ మార్చ్ 3 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండలంలోని బేగంపూర్ తాండ నుంచి కాస్లాబాద్ గ్రామానికి వెళ్లేదారిలో ప్రధాన రహదారిపై భారీ గుంత ఏర్పడింది. రెండూ గ్రామాల మధ్య మూల మలుపు వద్ద గుంత ఏర్పడటంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల ఈ గుంత వల్ల ప్రమాదం జరిగింది. మరిన్ని ప్రమాదాలు జరుగకుండా సంబంధిత అధికారులు స్పందించి గుంతను పూడ్చాలని కోరుతున్నారు.

# మోహిని కుంటలో ముత్యాల పోచమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు



**ముస్తాబాద్,(జనంసాక్షి):** ముస్తాబాద్ మండలం మోహిని కుంట గ్రామంలో శ్రీశ్రీశ్రీ ముత్యాల పోచమ్మ దేవి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు ముత్యాల పోచమ్మ దేవి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నాలుగు రోజులు వేద పండితుల మంత్రోత్సరణలతో ఘనంగా నిర్వహిస్తున్నట్లు కమిటీ నిర్వాహకులు రుద్రోజు శివకుమార్ తెలిపారు. పురోహితులు కొత్తపల్లి శంకరా చార్యుల పర్యవేక్షణలో మంగళవారం నుండి శుక్రవారం వరకు విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలు జరుపబడును.4 తారీకు మంగళవారం రోజున గణపతి పూజ, పుణ్య హవాచన, అంకురారోపణము, జలాధివాసము,నివేదన, తీర్థ ప్రసాదము.5 ఐదవ తారీకు బుధవారం రోజున వేద పారాయణము, ఆవాహిత దేవత పూజలు,హెూమములు , అమ్మవారి గ్రామోత్సవము ఊరేగింపు, 6 గురువారం రోజున వాస్తు పర్యజ్ఞీకరణం, గర్తన్యాసం, దాతున్యాసం, అమ్మవారి యంత్ర ప్రతిష్ట అమ్మవారి దివ్య మంగళం, విగ్రహ ప్రతిష్ట ప్రాణ ప్రతిష్ట, తీర్థ ప్రసాదం అన్నదానం చేయబడును.7 శుక్రవారం బోనాల పండుగ నిర్వహించబడును. ఇట్టి కార్యక్రమంలో గ్రామస్తులు మండల ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదం తీసుకొని విజయవంతం చేయాలని ఆయలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# విద్యాలయం ప్రదేశాలను అపరిశుభ్రంగా మారుస్తున్న స్థానికులు

◆ పట్టించుకోని మున్సిపాల్ సిబ్బంది



**గోదావరిఖని, (జనంసాక్షి) :** స్థానిక మర్కేండేయకాలనిలోని కృష్ణవేణి స్కూల్ ముందు స్థానికులు యధేచ్చగా చెత్తను పార వేస్తున్నారు.పలుమార్లు స్కూల్ యాజమాన్యం.విద్యార్థులు పేరెంట్స్ తెలిపిన స్థానికులు. మున్సిపాల్ సిబ్బంది పట్టించుకోవడంలేదు. చెత్తవలన విపరీతమైన దుర్వాసన, పందులు, కుక్కలు చేరి స్కూల్‌లోని విద్యార్థులు, చిన్నపిల్లలకు పలు రకాల అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. స్కూల్ ఆవరణలో నిలబడే పరిస్థితి కుడా లేదు.భావితరాలకు భవిష్యత్ అందిస్తున్న విద్యాసంస్థ ఉన్నదనే కనీస జ్ఞానం లేని స్థానికులు.మున్సిపాల్ సిబ్బంది అక్కడ చెత్తను అలానే వలేస్తున్నారు.ఇప్పటికయినా వెంటనే మున్సిపాల్ యాజమన్యం స్పందించి స్కూల్ ముందు చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని స్కూల్ యాజమాన్యం.స్కూల్ విద్యార్థుల తల్లితండ్రులు కోరుతున్నారు.

# కాల్వ ద్వారా నీళ్లు అందించకుంటే ఉద్యమిస్తామని హెచ్చరిక



**ముస్తాబాద్, మార్చి 3(జనంసాక్షి):** ముస్తాబాద్ మండల కేంద్రంలోని పట్టణంలోని రైతులు నిరసన వ్యక్తం చేస్తూ ఈ సందర్భంగా శీలం స్వామి మాట్లాడుతూ మానేరు కెనాల్ పారకం,19, 20, 20/1 నెంబర్ డిస్ట్రిబ్యూటర్‌ల దగ్గర మానేరు కాల్వపారకం రైతులు కాళీ కాల్వలో నిరసన తెలియజేశారు. మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు రైతులు ఎవరు లేని సమయంలో మిట్ట మధ్యాహ్నం వచ్చి పొలాల దగ్గర ఫోటోలు దిగి,ఎమ్మార్వో ఆఫీస్ కార్యాలయానికి వెళ్లి నీళ్ల కోసం అడిగిన రైతులను అవహేళన చేస్తూ మాట్లాడిన మాటలకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే వారు చూసి పొలాలు బాగున్నాయన్న 19 డిస్టిబ్యూటర్ దగ్గరనే క్రింది మడి నీళ్లు లేక ఎండిపోతుంది. ముస్తాబాద్ పట్టణంలో కెనాల్ పారకం కింద ఉన్న భూములకు 30 శాతం వరకే నీళ్లు అందుతున్నాయని, ఇంకా 70 శాతం పొలాలకు సక్రమంగా నీళ్లు అందక రైతులు ఇబ్బంది పడుతున్నారు రైతులు ఈ కార్యక్రమంలో కెనాల్ పారకం రైతులు బీఆర్ఎస్ పార్టీ, కేటీఆర్ సేన అధ్యక్షుడు మెంగని మనోహర్, మిడిదొడ్డి బాలరాజు, చెవుల బాలేల్లు, సుంచు దేవయ్య, ఎడ్ల రాజు, జంగం శంకరయ్య, సుంచు రాజు, చింతల ఎల్లయ్య, చింతల రాజు, పెద్దులు, ఎల్లయ్య, లోకం శీను, పర్శరాములు, బండారి శ్రీను, సాకలి చంద్రం, చంద్రయ్య, ఎల్లం, ఎడ్ల రాజయ్య, శ్రీశైలం పాల్గొన్నారు.

## ఆదివాసి తెగలను గుర్తించి ఎస్టిలో
# ఏబిసిడి వర్గీకరణ చేపట్టే ఆలోచన చేయాలి

◆ తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు



**హుజురాబాద్, మార్చి 3 (జనంసాక్షి) :**ఆదివాసీ తెగలను గుర్తించి ఎస్టిలో ఏబిసిడి వర్గీకరణ చేపట్టే ఆలోచన రాష్ట్ర ప్రభుత్వం చేయాలని తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు డిమాండ్ చేశారు. సోమవారం రోజున హుజురాబాద్ లోని ఆ సంఘం కార్యాలయంలో తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు మాట్లాడుతూ..అత్యధికంగా జనాభా కలిగి ఉన్న లంబాడీలను కోయ, గోండులను పరిగినలో తీసుకొని ఎస్టీ వర్గీకరణ జరిగితే ఆదివాసి ఎరుకలకు అన్యాయం జరుగుతుందని రాజు పేర్కొన్నారు. విద్యాపరంగా ఉద్యోగ పరంగా, ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందని ఆదివాసి ఎరుకలకు తీవ్రమైన నష్టము జరుగుతుందని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన సూత్రాలకు అనుగుణంగా రిజర్వేషన్ ఫలాలు 10 సంవత్సరాలు కొనసాగాలని రాజ్యాంగంలో పొందుపరిచి ఉన్నదన్నారు. అదే రాజ్యాంగంలో 10 సంవత్సరాలు లోపు అభివృద్ధి చెందని తెగలను గుర్తించి మళ్లీ పది సంవత్సరాలు రిజర్వేషన్ పొడిగించి వారి అభివృద్ధికి తోడ్పడాలని రాజ్యాంగం చెబుతుందని రాజు గుర్తు చేశారు. రాజ్యాంగ ఫలాలు అధికంగా అనుభవిస్తూ..అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందు వరుసలో ఉన్న లంబాడీలను, కోయ, గోండు తెగలను ఎస్టీ తెగలతో కలిపి ఎస్టిలో ఏబిసిడి వర్గీకరణ చేస్తే ఇప్పటికీ అభివృద్ధికి నోచుకోలేని ఎరుకల, తోటి, చెంచు, నక్కల, కమ్మర తెగలు నష్టపోవడం జరుగుతుందన్నారు. రాజ్యాంగం సుప్రీం కోర్టు సూచించిన సామాజిక ప్రాథమిక సూత్రాలను అనుసరించి రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చెందని ఆదివాసి తెగలను గుర్తించి మరియు అన్ని విధాలుగా ఆలోచించి ఎస్టిలో ఏబిసిడి వర్గీకరణ చేపట్టే ఆలోచన చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని రాజు డిమాండ్ చేశారు.

# వివిఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో అలరించిన ఫుడ్ ఫెస్టివల్






**హుజురాబాద్, మార్చి 3 (జనంసాక్షి):** హుజురాబాద్ మండలం సింగపురంలోని వివిఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో సోమవారం ఫుడ్ ఫెస్టివల్ అందరిని అలరించింది. విద్యార్థులే స్వయంగా ఘుమఘుమలాడే రుచికరమైన వివిధ రకాల వంటలను వండి వడ్డించారు. పలు రకాల సాంప్రదాయ వంటకాలు ఆకట్టుకున్నాయి. వి ఎస్ ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.వి. ఎన్ హనుమకుమార్ మాట్లాడుతూ.. ఆహారానికి ఎంతో ప్రాధాన్యత ఉందని, మానవుల మనుగడకు ఆహారం ముఖ్యమని అన్నారు. ఆహారాన్ని వృధా చేయవద్దని, మంచి ఆహారంతోనే ఆరోగ్యకరమైన సమాజం నిర్మితమవుతుందని అన్నారు. అందరికీ మంచి పోషకాహారం అందినప్పుడే ఆ దేశం అభివృద్ధి చెందిన జాబితాలో చేరుతుందని అన్నారు. మంచి ఆహారం ద్వారా రోగాలు దూరం అవుతాయని అన్నారు,ఆహారంలో అన్ని రకాల ప్రోటీన్లు తీసుకోవాలని సూచించారు,ఎలాంటి ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ లేకుండా సేంద్రీయ ఎరువులతో సాగు చేస్తున్న ఆర్గానిక్ పంటలకు ప్రస్తుతం ఎంత ప్రాధాన్యత పెరిగిందని అన్నారు. మన దేశం అభివృద్ధి బాటలో ఉన్నప్పటికీ.. ఇప్పటికీ నిరుపేద వర్గాలకు ఆహారం అందరం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పోషకాహారానికి, సిరిధాన్యాలకు పూర్వవైభవం వచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యోరిపల్లిలో బావిలో పడిన మహిళను రక్షించిన అగ్నిమాపక సిబ్బంది



**వేములవాడ (జనంసాక్షి) :**వేములవాడ మున్సిపల్ పరిధిలోని 3 వ వార్డు అయ్యోరుపల్లి గ్రామానికి చెందిన నేదూరి భారత అనే మహిళ ప్రమాదవశాత్తు తన వ్యవసాయ బావిలో పడటం తో వెంటనే అగ్నిమాపక శాఖ అధికారులకు స్థానికులు సమాచారం అందించారు. వేములవాడ ఎస్ ఎఫ్ ఓ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని ప్రాణాలకు తెగించి మహిళను మంచం సహాయంతో బావిలో నుంచి బయటకు తీసి వెంటనే 108 లో వేములవాడలోని ఏరియా అస్పత్రికి తరలించారు. బావిలో పడిన మహిళకు తీవ్ర గాయాలతో పాటు రెండు కాళ్లు విరిగినట్టు తెలిపారు. ఈ సందర్భంగా స్థానికులు అగ్నిమాపక శాఖ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే గ్రామానికి చెందిన ఏదుల గోపి, రాజు, ఫైర్ సిబ్బందితో కలిసి చాకచక్యంగా వ్యవహరించి క్రేన్ సహాయంతో బయటకు తీశారు, ఈ సమావేశంలో ఎస్ ఎఫ్ ఓ అనీల్ కుమార్, లీడింగ్ ఫైర్ మన్ రాజేంద్రప్రసాద్, ఫైర్ మ్యాన్ శంకర్, ప్రేమ్ చంద్, ఉపేందర్, చంద్రశేఖర్ ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటి పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించండి

◆ సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ మహ్మద్ నియాజ్





**సుల్తానాబాద్,మార్చి 03(జనంసాక్షి) :** మున్సిపల్ పరిధిలోని ప్రజలందరూ ఇంటి పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించాలని సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ మహ్మద్ నియాజ్ అన్నారు .సోమవారం మున్సిపల్ పరిధిలో కార్యాలయ సిబ్బందితో కలిసి స్వయంగా ఇంటి పన్నులు నల్ల బిల్లులు ట్రేడ్ లైసెన్స్ ఫీజులు తోపాటు ఇతర పన్నులు చెల్లించాలని కోరారు.ప్రజలు పన్నుల చెల్లింపుద్వారా మున్సిపల్ అభివృద్ధి పథంలో పయనిస్తుందని ఎట్టి పరిస్థితిలో నిర్లక్ష్యం వహించ కుండా 100% పన్నులు వసూలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. మున్సిపల్ పరిధిలో ఇంటి పన్నుల బకాయిలు పేరుకు పోయాయని తద్వారా మౌలిక వసతుల కల్పనలు అభివృద్ధి పనులు కుంటు పడుతున్నాయని ప్రజలు సహకరించి పన్నులు సకాలంలో చెల్లించాలని సూచించారు. మున్సిపల్ సిబ్బంది పేరుకుపోయిన బకాయిలను వసూలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలందరూ పన్నులు సకాలంలో చెల్లించి మున్సిపల్ పరిధిలోని వార్డుల అభివృద్ధికి తోడ్పాటును అందించాలన్నారు. కమిషనర్ తో పాటు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## స్థలాలు క్రమకద్ధీకరణకు
# దరఖాస్తులు చేసుకున్న వారు రుసుం చెల్లించాలి

**గోదావరిఖని, (జనంసాక్షి):** స్థలాల క్రమబద్దీకరణకు దరఖాస్తు చేసుకున్న వారు చెల్లించాల్సిన రుసుం మొత్తంలో 25 శాతం రాయితీ కల్పిస్తూ జి ఓ ఎం ఎస్ నెం. 28 ఎం ఎ %డ%యుడి తేదీ: 20.02.2025 ద్వారా ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ,జిల్లా కలెక్టర్ , రామగుండం నగర పాలక సంస్థ ప్రత్యేకాధికారి శ్రీ హర్ష , అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ,కమీషనర్ (ఎఫ్ఎసి) అరుణ శ్రీ ఒక ప్రకటనలో కోరారు. మరిన్ని వివరాలకు నగర పాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్‌లో స్వయంగా లేదా ఫోన్ నెం 630 2973409, 9182309215,9398130997లలో సంప్రదించాలని కోరారు.

# మార్చ్ 6న చలో కలెక్టరేట్

◆ సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు



**సుల్తానాబాద్,మార్చి 03(జనంసాక్షి) :** కనీస వేతనాలు సవరించి నెలకు 26,000 నిర్ణయించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న క్యాంపెయిన్‌లో భాగంగా సోమవారంసుల్తానాబాద్ రైస్ మిల్ ఆపరేటర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కరపత్రాలు ఆవిష్కరించారు, ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే అన్ని రంగాల కార్మికుల వేతనాలు పెంచుతామని ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ వాగ్దానం చేసిందని, కానీ అధికారంలోకి వచ్చి 15 నెలలు పూర్తయిన ఏ ఒక్క రంగంలోని కార్మికుల వేతనాలు పెంచకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. అందుకే షెడ్యూల్లో పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులందరికీ కనీస వేతనం నెలకు 26 వేలుగా నిర్ణయించి, జీవోలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తా ఉన్నామని, అందులో భాగంగా మార్చి 6న పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ ముందు జిల్లాలోని వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులందరినీ సమీకరించి పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తున్నామని అన్నారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల ముందు ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావడానికి జరుగుతున్న ఈ ధర్నా కార్యక్రమంలో జిల్లాలోని కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రైస్మిల్ ఆపరేటర్స్ యూనియన్ అధ్యక్షులు తాండ్ర అంజయ్య, ప్రధాన కార్యదర్శి ,బ్రహ్మ చారి, నాయకులు సంపత్, మహేందర్, లక్ష్మయ్య, రవీందర్, విలాస్, ప్రసాద్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ కార్మికుల నిరసన



**గంభీరావుపేట,మార్చి 3(జనంసాక్షి):** గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ సపాయి సిబ్బందికి మూడు నెలల జీతాలు, రాక నానా ఇబ్బందులకు గురవుతున్నామని సోమవారం నిరసన వ్యక్తం చేశారు .పారిశుద్ధ కార్మికులు మాట్లాడుతూ మా యొక్క జీతాలు రాక ఇల్లు గడవడమే కష్టంగా మారిందని, ఈవోని అడిగినప్పుడల్లా, లెటర్ చూయిస్తూ మీకు జీతాలు ఐదు పది రోజుల్లో పడతాయి అనుకుంటూ అలా మూడు నెలల నుండి ఆఫీస్ చుట్టూ తిరుగుతున్నామని, అయినా కూడా తమకు జీతాలు ఇవ్వడం లేదని,ఒకవేళ తమకు రెండు మూడు రోజులలో జీతాలు ఇవ్వకపోతే సమ్మె చేస్తామని తెలిపారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి

◆ ఆర్జీ 1 సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్




**గోదావరిఖని, (జనంసాక్షి) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవమును పురస్కరించుకొని ఈ రోజు జిఎం కార్యాలయంలో మహిళా ఉద్యోగినులు ,సేవా సమితి శిక్షకులతో జిఎం కార్యాలయం నందు ఆర్జీ-1 సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ అధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించటం జరిగింది. ఈ సందర్భముగా ఆర్జీ-1 సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవమును పురస్కరించుకొని సింగరేణి మహిళా ఉద్యోగస్తులకు, గృహిణులకు, మహిళలకు వివిధ ఆటల పోటీలు స్థానిక జి.యం కాలని గ్రౌండ్ గోదావరికళా ప్రాంగాణం నందు తేది.06.03.2025 గురువారం మధ్యానం.3.00 గం.లకు నిర్వహింపబడునని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవమును పురస్కరించుకొని తేది. 08.03.2025 శనివారం ఉదయం. 10.00 గం.లకు స్థానిక ఆర్.సి.ఓ.ఎ క్లబ్ నందు అత్యుత్తమ సేవలందించిన మహిళలకు సన్మానం, మహిళలచే పలు సాంస్కృతిక కార్యక్రమాలు మరియు ఆటల పోటిలలో గెలుపొందిన మహిళలకు బహుమతుల ప్రధానం ఉంటుందని తెలిపారు. మహిళలు అధిక సంఖ్యలో హాజరు అయి ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమములో డిజియం పర్సనల్ కిరణ్ బాబు, సీనియర్ పి.ఓ హన్మంతరావు, సేవా జాయింట్ సెక్రటరి బినా సింగ్, ఎ.ఐ.టి.యు.సి ప్రతినిది పద్మ, కో-ఆర్డినేటర్లు తిరుపతి, రవికుమార్ , సేవా శిక్షకులు పాల్గోన్నారు.

# సిరిసిల్ల శాసన సభ్యులు కేటీఆర్ రైతులకు క్షమాపణ చెప్పాలి

◆ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సయ్య



**ఎల్లారెడ్డిపేట, మార్చి 03, (జనంసాక్షి) :** రాజన్న సిరిసిల్ల జిల్లా మల్కపేట రిజర్వాయర్ నుండి 9వ కెనాల్ ద్వారా నీటిని తేవడంలో విఫలమైన మాజీ మంత్రి కేటీఆర్ ఈ ప్రాంత ప్రజానికానికి క్షమాపణ చెప్పాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య సోమవారం డిమాండ్ చేశారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి అధికారంలో ఉండి మల్కపేట రిజర్వాయర్ 9వ ప్యాకెజీ పనులను ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నప్పుడే ఈ పనిని పూర్తిచేస్తే రైతులకు ఇలాంటి దుస్థితి వచ్చేది కాదని అన్నారు. మిడ్ మానేరు నుండి 10,11,12 ప్యాకేజిలనే పూర్తి చేసి రంగనాయక, కొండపోచమ్మ మల్లన్న సాగర్ ప్రాజెక్టులకు నీటిని నింపి సిరిసిల్ల నియోజకవర్గంలోని అప్పర్ మానేరుకు నీటితో ఎందుకు నింపలేకపోయారన్నారు. సిద్దిపేట ఎమ్మెల్యే హరిష్‌రావు, గజ్వేల్ ఎమ్మెల్యే కెసిఆర్ నీటిని తరలించుకపోతుంటే చేతగాని కేటీఆర్ ఎందుకు ఊరుకున్నావని అన్నారు. ఈ ప్రాంతంలో మాజీ మంత్రి కేటీఆర్ తిరగాలంటే రైతులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. 9వ ప్యాకేజీ కెనాల్‌ను పిసిసి అధ్యక్షులు హోదాలో ఉన్న స్థాయిలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆనాడే పరిశీలించడం జరిగిందని దీనిపైన ముఖ్యమంత్రికి పూర్తి అవగాహన ఉందన్నారు. అందుకే సిరిసిల్ల నియోజకవర్గం ఇన్చార్జి కేకే మహెందర్‌రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా ఇంచార్జీ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డితో కలసి నీటి విడుదలకు గత మూడు రోజులుగా ప్రయత్నం చేసి ఒప్పించడం జరిగిందన్నారు. ఈ విషయం తెలుసుకొని 48గంటల్లో సాగునీరు విడుదల చేయాలని లేకుంటే భారీ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఛాంబర్ దగ్గర ధర్నా చేస్తానని ఆబద్దపు మాటలు చెప్పి కేటీఆర్ మోసం చేయడం జరిగిందన్నారు. ఈ ప్రజలను కేటీఆర్ ఎంత కాలం మోసం చేస్తావని ప్రశ్నించారు. ఇప్పటికైనా నీతి, నిజాయితీతో సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ పని చేయాలని ప్రజలు ఆశిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పొలాలకు నీరందించి పొలాలను కాపాడం జరుగుతుందని రైతులకు హామి ఇస్తున్నామని అన్నారు. నీటి విడుదలలో సహకరించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్‌రెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నామని ఆన్నారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, డైరెక్టర్లు నారాయణరెడ్డి, చెట్టుపల్లి బాలయ్య, గణపతి, నాయకులు చెన్నిబాబు, గంట బుచ్చగౌడ్, బండారి బల్‌రెడ్డి, మల్లారెడ్డి, వడ్నాల దేవయ్య, గుర్రం రాములు, నవాజ్, గోపాల్, అనవేని రవి, గోగూరి శ్రీనివాస్‌రెడ్డి, చెరుకు ఎల్లయ్యలు పాల్గొన్నారు.

# స్టేట్ లెవల్ తైక్వాండో పోటీల్లో సత్తాచాటిన సరస్వతి



**రామడుగు,(జనంసాక్షి):** స్టేట్ లెవల్ తైక్వాండో పోటీల్లో రామడుగు మండలం వెలిచాల సరస్వతి ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు సత్తాచాటినట్లు హెచ్ఎం ఉప్పుల శ్రీనివాస్ తెలిపారు. హైదరాబాద్లో ఈ నెల 1, 2వ తేదీల్లో జరిగిన పోటీల్లో 13 మంది విద్యార్థులు పాల్గొనగా ఈగ అశ్విత్కుమార్ గోల్డ్ మెడల్, బండపల్లి మేఘన బ్రాంజ్ మెడల్, రేగూరి శ్రీహాసిని బ్రాంజ్ మెడల్, పెద్దిగారి సింధు బ్రాంజ్ మెడల్ సాధించినట్లు ఆయన పేర్కొన్నారు. తైక్వాండో పోటీల్లో సత్తాచాటిన విద్యార్థులను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సోమవారం అభినందించి నగదు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వెలిచాల మాజీ సర్పంచ్ వీర్ల నర్సింగరావు, స్కూల్ కోకరస్పాండెంట్ ఉప్పుల సత్యం, కోచ్ శరత్, టీచర్స్ పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్‌తో గుడిసె దగ్ధం



**కథలాపూర్, మార్చి -3 (జనంసాక్షి):** కథలాపూర్ మండలం పోతారం గ్రామములోని శ్రీమతి గొళ్ళెం హన్మక్క, భర్త /గంగారాం సోమవారం ఉదయం 9:30 నిమిషాలకు షార్ట్ సర్క్యూట్ కరెంట్ వల్ల గుడిసె కాలిపోవడంతో ఒక్క లక్ష రూపాయలు ఆర్థిక నష్టం జరిగింది కావున తన వంతుగా మాజీ ఎంపీటీసీ కథలాపూర్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చెర్ పర్సన్. 5000/- ఐదు వేల రూపాయలు ఇవ్వడం జరిగింది.

# ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు దేవరాములు


**ముస్తాబాద్ మార్చి 3 (జనంసాక్షి):** ముస్తాబాద్ మండల కేంద్రంలోని నేటిపారుల శాఖ అనుమతులు లేకుండా సింగిల్ సిసి రోడ్డు పనులు కొనసాగిస్తున్నారు ఆ పనులపై రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన గుండెల దేవరాములు ఆ పనులను నిలుపుదల చేసి 66 పిట్ల సిసి రోడ్డు ఏర్పాటు చేయాలని కలెక్టర్ కోరినట్లు తెలిపారు.

# ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన



**గాంధారి, మార్చ్ 3 (జనంసాక్షి) :** మండలం చద్మాల్ తాండ గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ చేసిన మాజీ జడ్పిటిసి హరలే తానాజీ రావు, మాట్లాడుతూ..ఛత్రపతీ శివాజీ మహారాజ్ స్వరాజ్యం కోసం, ధర్మస్థాపన కోసం తన ఎంతో పోరాటం చేశారు. దేశం కోసం ప్రాణాలు సైతం అర్పించాలని కూడా మంచి మెస్సెజ్ ను ప్రజలకు ఇచ్చారు. అలాంటి గొప్ప యోధుడి అడుగు జాడల్లో మనం అంతా నడవాలని అన్నారు. ఇట్టి కార్యక్రమం లో హిందూ రాష్ట్ర సేన యూత్ సభ్యులు అమర్ సింగ్ నాయక్, పెంటనాయక్, ప్రేమసింగ్ నాయక్, మాండు మురారి, రాతిరం, శ్రీకాంత్, గ్రామస్థులు పాల్గొన్నారు.

# హాకీ టోర్నమెంట్‌లో ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయురాలికి సన్మానం



**ఆర్మూర్, మార్చి3 (జనంసాక్షి):** ఫిబ్రవరి నెలలో ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడలో జరిగిన జాతీయ స్థాయి ఆల్ ఇండియా సివిల్ సర్వీస్ హాకీ టోర్నీలో తెలంగాణ రాష్ట్రం నుంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,బ్రాహ్మణపల్లికి చెందిన హిందీ ఉపాధ్యాయురాలు పి.రాణి పాల్గొని అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కమల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు ఆమెను శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కమల మాట్లాడుతూ పాఠశాల నుండి ఉపాధ్యాయురాలు జాతీయస్థాయి హాకీ టోర్నిలో పాల్గొనడం మా పాఠశాలకు గర్వకారణమని తెలిపారు.రాబోయే రోజుల్లో జాతీయస్థాయిలో మరింత రానించి, అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక రావాలని ఆమెను ప్రోత్సహించారు.హాకీ క్రీడలో తనతో పాటుగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులను తీర్చిదిద్దుతున్నందుకు ఆమెను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు జగదీశ్వర్,అరుంధతి రాణి, గంగాధర్,రాము,గంగా ప్రసాద్,స్వరూప రాణి, గంగామణి,గులాబ్ ఖాన్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో త్రాగు నీటికొరత లేకుండా చర్యలు తీసుకోండి

◆ వొడితల ప్రణవ్



**హుజురాబాద్, మార్చి 3 (జనంసాక్షి) :** రానున్న వేసవికాలం దృష్టిలో ఉంచుకొని గ్రా మాల్లో, మండలాల్లో, హుజురాబాద్, జమ్మి కుంట మున్సిపల్ పరిధిలోని వార్డులలో ఎలాంటి త్రాగు నీటికొరత లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని, దానికి సంబంధించిన ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను కోరారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.గ్రామాల్లో బోర్లు చెడి పోయిన,మైనర్ రిపేర్లు ఉన్నట్లయితే అలాంటి వాటిని గుర్తించి మరమ్మతులు చేసేలా చర్యలు తీసుకోవాలని,వేసవిలో ప్రజలు తాగునీటికి ఇబ్బందు లకు గురి కాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సారి ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ తెలిపిన తగ్గట్టుగా ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు పాటించాలని కోరారు.

# సైన్స్ ఫెయిర్ ప్రాజెక్టు ప్రదర్శన




**కథలాపూర్, మార్చి 3,(జనంసాక్షి) :** కథలాపూర్ మండలంలోని ఈ రోజు ప్రైమరి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పోతారం లో సైన్స్ ఫెయిర్ ఘనంగా జరిగింది.పాఠశాలలో 40కి పైగా ప్రాజెక్ట్స్ విద్యార్థులు ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కథలాపూర్ మండల మార్కెట్ కమిటీ వైస్ ఛైర్ పర్సన్ శ్రీమతి పులి శిరీష- హరిప్రసాద్ , సైన్స్ ఫెయిర్ వల్ల చిన్న పుటి నుండే పిల్లల్లో వైజ్ఞానిక ఆలోచనలు పెంపొందించబడతాయని మంచి కార్యక్రమం నిర్వహించినందుకు పాఠశాల సిబ్బంది ని అభినందించారు,ఈ కార్యక్రమానికి కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు కిషన్ రావు , జెడ్పిహెచ్ఎస్ పోతారం ప్రధానో పాధ్యాయులు నరహరి , ఏపిపిసి ఛైర్మన్ లావణ్య పిల్లలను అభినందించారు. వివో ఏ తిరుమల గారు,ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.